


**యువతకి రోల్‌మోడల్స్ కనిపించే కథ**

# వాత్సల్యం

## పెరుమాండ్ల శ్రీదేవి

"ఆ....ఆ... వస్తున్నా" కాలింగ్ బెల్ అదే పనిగా మోగుతుండడంతో విసుక్కుంటూ డోర్ తీసిన వందన ఎదురుగా కనిపించిన వికృతాకారాన్ని చూసి కెవ్వుమని కేకేసి ఎంత స్పీడుగా డోర్ తెరిచిందో అంతే స్పీడుగా వెనక్కి వచ్చి సోఫాలో కూలబడిపోయింది.

ఆమె భయాన్ని చూసి పకపకమని నవ్వుతూ తన మొహానికి పెట్టుకున్న దెయ్యం మాస్క్‌ని తీసి చేతిలో పట్టుకుని ఊపుతూ విలాసంగా లోపలకి అడుగు పెట్టాడు విశాల్.

అతన్ని చూడగానే వందన మొహంలో ప్రస్ఫుటించిన భయం స్థానంలో కోపం చోటు చేసుకుంది.

"యూ స్టుపిడ్, నన్ను భయపెడతావా?" అంటూ పడికిలితో అతని భుజం మీద కొట్టసాగింది.

"ఏయ్...వందన...ఆగు...ఏయ్ నిన్నే... స్టాపిట్ యార్" అంటూ వందన చేతులు పట్టుకుని ఆపసాగాడు విశాల్.

ఈ అల్లరి విని "వందనా ఏంటా అల్లరి, ఎవరొచ్చారూ" అంటూ ముందు గదిలోకి వచ్చిన వందన తల్లి వసుధ విశాల్‌ను చూసి "అరె, విశాల్ నువ్వా" అంది అమితానందంతో.

"అవును పిన్నీ, నేనే" అన్నాడు నవ్వుతూ విశాల్.

అంతసేపు విశాల్ భుజం మీద తల పెట్టుకుని ఉన్న వందన తల్లి దగ్గరికి వెళ్లి "చూడు మమ్మీ అన్నయ్య నన్ను ఎలా భయపెట్టాడో" అంది కంప్లయింట్ చేస్తున్నట్టుగా.

"డేర్ డెవిల్‌ని అని చెప్పుకునేదానివిగా. ఎంత ధైర్యం ఉందో చూద్దామనీ" అన్నాడు చేతిలోని మాస్క్‌ని వందన వైపు విసిరేస్తూ.

తన వైపు విసిరేసిన మాస్క్‌ని చేతితో గాల్లోనే క్యాచ్ పట్టి తిరిగి అతని వైపే విసిరేస్తూ "హ..." అని మూతి తిప్పింది వందన.

తిరిగి తనవైపు విసిరేసిన మాస్క్‌ని గాల్లోనే పట్టుకుని దానిని సోఫాలో గిరాటేసి నవ్వుతూ వాళ్ల దగ్గరికి వచ్చాడు విశాల్. వంగి వసుధ కాళ్లకు నమస్కారం చేశాడు.

అతని రెండు భుజాలు పట్టుకుని లేపి ఆప్యాయంగా అతని మొహాన్ని తన రెండు చేతుల్లోకి తీసుకుని "ఎలా ఉన్నావురా, అమ్మా నాన్నా బాగున్నారా" చెమర్చిన కళ్లతో అంది వసుధ.

"దె ఆర్ ఫైన్ పిన్నీ" అన్నాడు విశాల్.

○○○

వందన తల్లి, విశాల్ తల్లి ఇద్దరూ అక్కాచెల్లెళ్లు. చిన్నతనం నుండీ వారి మధ్య అన్యోన్యత ఉండేది. వారు పెరిగినట్టే వారి మధ్య అన్యోన్యత కూడా పెరిగిందే కానీ ఏమాత్రం తరగలేదు. వారి తల్లిదండ్రులు కూడా వారిని విడదీయడం ఇష్టంలేక వారి పెళ్లి సంబంధాలని ఒకే ఊరిలో చూసి చేసేశారు. దాంతో వారు ఇక విడిపోవాల్సిన అవసరం ఏర్పడలేదు. వాళ్లలాగే వాళ్ల భర్తలు కూడా ఏ అరమరికలు లేకుండా తోడల్లుళ్లుగా కంటే మంచి స్నేహితులుగా ఎలాంటి కలహాలు లేకుండా ఉండేవారు.

ఇద్దరికీ పిల్లలు కలిగి వారు పెరిగి పెద్దవాళ్లు అయ్యేదాకా ఆ రెండు కుటుంబాలు అలాగే కలిసిమెలసి ఉన్నాయి. కానీ రెండు సంవత్సరాల క్రితం వందన తండ్రికి ఉద్యోగంలో జరిగిన మార్పు కారణంగా ఆ రెండు కుటుంబాల మధ్య ఎడబాటు సంభవించింది.

ఈ రెండేళ్లలో వారి మధ్య ఉత్తరాలు, ఫోన్‌లే కానీ డైరెక్ట్‌గా ఎప్పుడూ కలుసుకోలేదు. అలాంటిది ఇన్ని రోజుల తరువాత విశాల్ రావడంతో వసుధ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వసుధ భర్త శశికాంత్ కూడా ఎంతో సంతోషించాడు.

○○○

"ఊ... ఇప్పుడు చెప్పు విశాల్. కనీసం ఒక ఫోన్ చేయకుండా ఒక ఉత్తరం కూడా రాయకుండా ఇంత సడెన్‌గా, సర్‌ప్రైజింగ్‌గా రావడానికి కారణమేమిటి" రాత్రి భోజనం సమయంలో అడిగాడు శశికాంత్.

సడెన్‌గా రావడానికి కారణముంది బాబాయ్. ఇక పోతే కార్డు కూడా రాయకుండా రావడానికి జవాబు మీరడిగిన ప్రశ్నలోనే ఉంది" అన్నాడు విశాల్.

"ఏంటది" ప్రశ్నార్థకంగా అన్నాడు శశికాంత్.

"అదే సర్‌ప్రైజ్ ఇద్దామని" సీరియస్‌గా అన్నాడు విశాల్.

అతని జవాబుకి ఫేస్‌లోని సీరియస్‌నెస్‌కి పొంతన కుదరక అందరూ నవ్వారు.

"ఇంతకీ మీ కంపెనీ ఎలా ఉంది బాబాయ్. అప్పుడు ఇక్కడి కంపెనీ నష్టాల్లో ఉందనేగా మిమ్మల్ని ఇక్కడకి స్పెషల్ ఆర్డర్ మీద పంపించింది" అడిగాడు విశాల్.

"అవును విశాల్. నేను ఇక్కడకి వచ్చిన సంవత్సరం లాభాలు లేకున్నా కనీసం నష్టాలు రాకుండా చేయగలిగాను. ఇక రెండో సంవత్సరం నుండీ కాస్త లాభాల్లో పడింది. అందుకే ఈ బంగళా, కారు ఇచ్చింది కంపెనీ" కాస్త గర్వంగా అన్నాడు శశికాంత్.

"చాలా సంతోషం బాబాయ్"

"ఇంతకీ నీ సడెన్ రాకకు కారణముందన్నావ్. అదేంటో చెప్పనే లేదు" వాళ్ల మాటల మధ్య కల్పించుకుంటూ అంది వసుధ.

"నాకు ఇక్కడ ఎం.బి.ఎ.లో సీటు వచ్చింది. జాయిన్ కావడం కోసమని వచ్చాను."

ఆ సమాధానం వినగానే ఎగిరి గంతేసింది వందన.

"హే... అయితే అన్నయ్య ఎం.బి.ఎ. అయిపోయే దాకా మనతో పాటే ఉంటాడు" ఆనందంతో చప్పట్లు కొడుతూ అంది వందన.

"మీతో పాటు కాదు. మీ ఊళ్లోనే ఉంటాను" ఆమె మాటల్ని సరిదిద్దాడు. ఆ మాటతో వందన మొహం మాడిపోయిన బల్బ్‌లాగా అయింది.

"అదేంటి విశాల్ అలా అంటావేమిటి. మా ఊళ్లోనే ఉండి మాతో పాటు ఉండకపోవడమేమిటి?" శశికాంత్, వసుధ ఒక్కసారే అన్నారు.

"అవును బాబాయ్, ఇక్కడినుండయితే కాలేజ్ చాలా దూరమవుతుంది. అందుకని కాలేజీకి దగ్గరలో హాస్టల్‌లో ఉందామనీ ..." నసిగాడు.

అది విని మొహం ముడుచుకుని అన్నం దగ్గర నుండి లేచి వెళ్లిపోయింది వందన.

"అదిగో చూశావా. నీ ముద్దుల చెల్లెలు నీ నిర్ణయానికి అలిగి అన్నం తినకుండానే వెళ్లిపోయింది. అంటే ఇప్పటినుండి అది ఇక నిరాహారదీక్ష చేస్తుందని నీకు వేరే చెప్పడం లేదుగా. సో ఇక నీ ముందు ఉన్నవి రెండే మార్గాలు. ఒకటి సీటు రిజెక్ట్ చేసి వెళ్లిపోవటం, లేదా మాతోనే ఉండి చదువుకోవడం. మొదటిది ఎలాగూ చేయలేవు. కాబట్టి ఇక రెండోదే నీకు శరణ్యం" నవ్వుతూ అన్నాడు శశికాంత్.


విశాల్ కూడా నవ్వాడు అతని మాటలకి.

"నీకు కాలేజీ దూరమనిపిస్తే, ఒక బైక్ తీసుకో. ఇక పెట్రోల్ ఖర్చు అంటావా. నీవు హాస్టల్‌లో ఉండి హాస్టల్ ఫీ, మెస్ ఫీ కట్టేదాని కంటే ఎక్కువ అవుతుందని అనుకోను" చెప్పింది వసుధ.

వారి ఆప్యాయతకి విశాల్ కళ్లు చెమర్చాయి.

"ఇక వెళ్లు. వెళ్లి నీ చెల్లెల్ని అలక మాన్పించి తీసుకుని రా" అన్నారు శశికాంత్, వసుధలు.

విశాల్‌కి అంగీకరించక తప్పలేదు.



కానీ, ఆ క్షణాన తన అంగీకారం తన జీవితంలో ఊహించని మార్పు తెస్తుందని అతనికి తెలీదు.

ooo

సాయంకాలం చల్లగాలి ఆహ్లాదంగా మేనును స్పృశిస్తుంటే ఆ హాయిని ఆనందంగా అనుభవిస్తూ, టెర్రస్ పైన నిలబడి దూరంగా కనిపిస్తున్న అస్తమిస్తున్న సూర్యుడిని చూస్తున్నాడు విశాల్. నారింజ రంగు దాల్చిన ఆకాశాన్ని చూస్తూ మైమరచిపోయిన విశాల్.

"ముదనష్టపుదానా ఎంతసేపే. ఆ నీళ్లు తోడితే. ఇంత టీ చేసి నా మొహాన తగలెయ్యమని చెప్పి ఎంతో సేపయ్యింది" అన్న కటువైన మాటలకి ఒక్కసారిగా తన మైమరపు మరిచిపోయి ఈ లోకానికి వచ్చి పడ్డాడు.


ఎవరా ఇంత ఆహ్లాదకరమైన సాయంకాలం, ఇంత కర్కశమైన మాటలు మాట్లాడింది అని చికాగ్గా ఆ మాటలు వినిపించిన వైపు చూశాడు విశాల్.

అక్కడ దాదాపునలభై సంవత్సరాలు ఉన్న ఒక స్త్రీ, అప్పుడే టీనేజ్ దాటిన వయసులో ఉన్న మరో యువతి కనిపించారు అతనికి.

మధ్య వయసులో ఉన్న ఆ స్త్రీ ఇరవై సంవత్సరాల ఆ యువతిని శాపనార్థాలు పెడుతోంది. ఆ అమ్మాయి మాత్రం మౌనంగా ఆమె తిట్లను భరిస్తోంది.

"టీ చేయడానికి గిన్నె కడగడం కోసమే ఇక్కడికి వచ్చాను పిన్నీ. మీరు వెళ్లండి నేను టీ తెస్తాను" ఆమె మాటలతో ఏమాత్రం నొచ్చుకోకుండా వినయంగా సమాధానం ఇచ్చింది ఆ అమ్మాయి.

"ఊ... అదే దో



త్వరగా చేసి తగలడు" గుడ్లురిమి చూస్తూ అక్కడి నుండి లోపలికి వెళ్లిపోయింది ఆ నడివయసు స్త్రీ.

ఆ ఇరవై సంవత్సరాల యువతి మాత్రం ఇంటి వెనుకభాగంలోనే ఓ పక్కన ఉన్న వంటగదిలోకి వెళ్లి టీ చేసుకుని ఆ టీ కప్పుతో లోపలికి వెళ్లింది.

మళ్లీ తిరిగి వచ్చి మిగిలిన గిన్నెలన్నీ కడిగేసి వంట గది నీట్‌గా సర్ది అన్నానికి బియ్యం కడిగి పెట్టింది. కూరగాయలు కూడా తరిగి పెట్టుకుని వాటి మీద మూత పెట్టింది. ఆ తరువాత వంట గదిలోనుండి బయటకు వచ్చి మొహం కడుక్కుని ఫ్రెష్ అప్ అయింది. ఇంతలోనే ఓ ఇరవై అయిదు మంది దాకా పిల్లలు వచ్చారు అక్కడకి. ఆ పిల్లలు రాగానే వారికి రెండు చాపలు వేసింది. పిల్లలంతా వాటిపై కూర్చున్నారు.

విశాల్ ఇదంతా ఆసక్తిగా గమనిస్తున్నాడు. పిల్లలు కూర్చున్నాక ఆమె కూడా వారికి ఎదురుగా కూర్చుని గొంతెత్తి 'సరిగమలు' పాడటం మొదలుపెట్టింది. పిల్లలు కూడా ఆమెతో జత కలిపి పాడసాగారు. తీయని ఆమె గొంతుకి, శ్రావ్యమైన ఆమె గానానికి ముగ్ధుడయ్యాడు విశాల్. ఆమె గానానికి అందమైన ఆ సాయంకాలం మరింత అందాన్ని సంతరించుకున్నట్లనిపించింది అతనికి. మైమరచి ఆమెనే చూడసాగాడు.

"అన్నయ్యా అన్నయ్యా" అని పిలుచుకుంటూ పైకి వచ్చింది వందన. ఏదో లోకంలో ఉన్నట్టున్న విశాల్ ఆమె పిలుపు పట్టించుకోలేదు.

"ఒరేయ్ విశాలో" గట్టిగా అరిచింది ఈసారి.

ఆ అరుపుకి ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు అతను.

"ఇలా పిలిస్తేనే పలుకుతావనుకుంటే ముందే అలా పిలిచేదాన్ని కదరా" నవ్వాపుకుంటూ అంది వందన.

"నిన్నూ... చూడు... ఏం చేస్తానో" అంటూ వందనను పట్టుకోబోయాడు. వందన వెక్కిరిస్తూ పారిపోయింది.

ooo

విశాల్ ఆమెను గురించిన వివరాలు వందన నుండి సేకరించాడు. ఆమెను ప్రతీరోజూ గమనిస్తున్నాడు. ఉదయం లేచి ఇంటి పనంతా చేసి తన తమ్ముడినీ, చెల్లెలినీ తయారుచేసి స్కూల్‌కి పంపుతుంది. ఆ తరువాత తను కూడా తొమ్మిదిన్నరకల్లా బయటికి వెళ్లిపోతుంది. సాయంకాలం వస్తే మళ్లీ ఇంటి పని, వంట పని, పిల్లలకి సంగీత పాఠాలు. మధ్య మధ్యలో సవితి తల్లి సాధింపులు, తిట్లు, మూతి విరుపులు.

ఇవన్నీ విశాల్ గమనిస్తూనే ఉన్నాడు. కానీ, అతనికి అర్థం కానిదల్లా ఒకటే. ఇంత శ్రమిస్తూ, మనసును ములుకుల్లా గుచ్చుకునే మాటలను భరిస్తూ కూడా ఆమె ఎప్పటికీ చెరగని చిరునవ్వుతో ఎలా ఉండగలుగుతుంది అని. మొదట అతనికి ఆమె మీద జాలి మాత్రమే ఉండేది. కానీ రానురాను ఆ జాలి ప్రేమగా రూపాంతరం చెందింది. ఆ ప్రేమను దాచుకోవడం కష్టమై ఎలాగయినా ఆమెకు తెలియజేయాలనుకున్నాడు.

ooo

"హలో" పిలిచాడు విశాల్.

ఆ పిలుపుకి తలెత్తి చూసింది స్వాతి. విశాల్‌ని చూడగానే ఆమె కళ్లు విశాలమయ్యాయి.

"మీరూ..." ఆర్థోక్తితో ఆగిపోయింది.

"నేను మీ ఇంటి పక్కనే ఉంటాను. నా పేరు విశాల్" గుళ్లో ఆమెకు కాస్త దూరంగా కూచుంటూ అన్నాడు.

"తెలుసు. చూశాను చాలాసార్లు" చెప్పింది స్వాతి.

అతను తను రోజూ సాయంత్రం అయిందంటే టెర్రస్ పైకి ఎక్కి గమనించడం, గుర్తుకొచ్చి కాస్త ఇబ్బందిపడింది స్వాతి.

"తన పరిచయాన్ని ఎలా మొదలుపెట్టాలో తెలియక ఇబ్బంది పడ్డ విశాల్, ఆమె తనను ముఖపరిచయమున్న వ్యక్తిగా చెప్పగానే కాస్త ఫ్రీ అయ్యాడు. ఉన్న ఊళ్లో సీటు రాకుండా అంతదూరంగా వచ్చినందుకు అతను మొదట తిట్టుకున్నాడు. కానీ ఇప్పుడు ఆమె కోసమే తను ఇంతదూరం వచ్చినట్టుగా, అది దైవ సంకల్పంగా భావిస్తున్నాడు ఇప్పుడు అతను. నెమ్మదిగా గొంతు సరి చేసుకున్నాడు.

"నేను మిమ్మల్ని చాలా రోజుల్నుంచీ గమనిస్తున్నాను. మీరున్న పరిస్థితిని గమనించాను. మొదట మీమీద నాకు ఎలాంటి అభిప్రాయం లేదు. కానీ, రానురాను మిమ్మల్ని చూడలేని పరిస్థితికి వచ్చాను. నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను అని ఇప్పటికి తెలుసుకున్నాను. మీకు ఇష్టమైతే మిమ్మల్ని పెళ్లి చేసుకుంటాను. మీకు ఆనందకరమైన జీవితం ఇవ్వగలననే నేను అనుకుంటున్నాను" చెప్పాడు విశాల్.

"నేనిపుడు ఆనందంగా లేనని ఎవరన్నారూ" సూటిగా అతని కళ్లల్లోకి చూస్తూ అంది స్వాతి.

ఊహించని ఆ ప్రశ్నకు ఖిన్నుడయ్యాడు విశాల్.

"చెప్పండి. నేను ఆనందంగా లేనని నేను మీకు చెప్పానా"

"లేదు. కానీ... రోజూ మీ పరిస్థితిని గమనిస్తున్నానూ... అందుకని అలా అన్నానం" సర్దిచెప్పుకున్నట్టుగా అన్నాడు విశాల్.



"క్షమించండి.. మీరు ఊహిస్తున్న బాధలేవీ నాకు లేవు. నా అంతలో నేను బాగానే ఉన్నాను. దయచేసి మీ సానుభూతితో నన్ను అవమానించకండి. ఇక ప్రేమ అంటారా. మీకు నామీద ఉన్నది ప్రేమ కాదు. 'జాలి'. పోనీ ప్రేమే అనుకున్నా అది జాలి నుండి పుట్టుకొచ్చిన ప్రేమ. అది ఎక్కువకాలం నిలవదు. అయినా మీరే ప్రస్తుతం మీ అమ్మా, నాన్నల మీదా ఆధారపడి చదువుకుంటున్నారు. నన్నెలా ఆనందంగా ఉంచగలరు. హార్ష్‌గా మాట్లాడుతున్నానని దయచేసి అనుకోకండి. ఇలా మాట్లాడినందుకు నాకు తల పొగరనీ, గర్వమనీ మీరనుకున్నా ఫర్వాలేదు. కానీ నాది 'ఆత్మాభిమానం' అని ఖచ్చితంగా చెప్పగలను. దానికి భంగం కలిగేలా ఎవరు మాట్లాడినా నేను తట్టుకోలేను. ప్రస్తుతం నాకున్న సమస్యల్లా ఉద్యోగం. మా నాన్న సర్వీస్‌లో ఉండగా చనిపోయారు. మా నాన్నగారి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాను. అది వస్తే ఆ సమస్య కూడా తీరిపోయినట్టే" చెప్పడం ఆపింది స్వాతి.

నిరుత్తరుడై ఆమెనే చూస్తున్నాడు విశాల్. ఆమెలోని మెండైన ఆత్మాభిమానానికి, నిండైన వ్యక్తిత్వానికి నోట మాట రాక అలాగే ఉండి పోయాడు.

"నేను వెళతాను. ఇప్పటికే ఆలస్యమైంది" ఆమె కదిలింది.

తేరుకున్న విశాల్ ఆమె వెనకాలే అడుగులేస్తూ "చూడండి...మిస్..."

"స్వాతి" చెప్పింది.

ఆమె మనసంతా అల్లకల్లోలంగా ఉంది. విశాల్ ఆమెను టెర్రస్ మీది నుండి గమనిస్తున్నపుడే ఆమె కూడా అతని పట్ల ఆకర్షితురాలయింది. ఆమెకు తెలీకుండానే అతని పట్ల ఆరాధనా భావం మొదలయింది. కానీ, తన పరిస్థితి, ఇంటి పరిస్థితులు గుర్తుంచుకుని విశాల్ పట్ల తనకున్న ఇష్టాన్ని అణిచి పెట్టుకుంది. అయినా ఇప్పుడు ఆమె బాధ పడుతోంది. దాని గురించి కాదు, విశాల్ మాటల్లో తన మీద జాలి ప్రస్ఫుటంగా కనిపించింది. దాని గురించి ఆమె బాధ పడుతోంది.


"చూడండి స్వాతిగారూ, మీరు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు. నా ఉద్దేశం అది కాదు మీకలా అనిపిస్తే ఐ .. యామ్...సారీ తెలియజేయాలనీ... ఇంకా ఏదో అనబోయాడు.

"చూడండి. మీ మనసు నాకు అర్థమయింది. కానీ

## సెక్సీ వుమన్!

ఐశ్వర్యారాయ్, సల్మాన్‌ఖాన్‌ల 'పాత' ప్రేమ వ్యవహారం అందరికీ తెలిసిందే. ఏం తేడా వచ్చిందో తెలీదుగానీ ఆ తర్వాత ఐశ్వర్యారాయ్ తనను పట్టించుకోవడం మానేసేసరికి నిరాశా నిస్పృహలతో ఉన్న సల్మాన్‌ఖాన్, ఐష్‌ని సాధించాలనుకున్నాడో ఏమోగానీ కత్రినాకైఫ్‌ని వెంట తిప్పుకోవడం మొదలుపెట్టాడు. అతడితో బోయ్‌'ఫ్రెండ్‌షిప్' కత్రినాకి నాలుగు సినిమాలు తెచ్చిపెట్టి గొప్ప మేలు చేసింది. వీటన్నిటినీ మించి సెక్సీ వుమన్‌గా ప్రపంచవ్యాప్తంగా గొప్ప క్రేజ్ సంపాదించుకున్న కత్రినాకైఫ్‌కి సల్మాన్ స్నేహం బాగానే కలిసొచ్చింది మరి!

# ప్రపంచ రికార్డు సాధించిన డా.జి.వి.ఎస్.రావు



ఇ.ఎన్.టి.స్పెషలిస్టుగా హైదరాబాదులో గత **26** సంవత్సరాలుగా వైద్యసేవలను అందిస్తున్న డా.జి.వి.ఎస్.రావు ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన వైద్యశిబిరంలో సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. కేవలం **12** గంటల వ్యవధిలో **20** మైక్రో ఇయర్ సర్జరీలను విజయవంతంగా చేసి ఈ రికార్డును సాధించారు. ప్రపంచంలో ఇంతవరకూ ఇలాంటి ఘనతను సాధించిన డాక్టరు ఎవరూ లేకపోవడం, దాన్ని సాధించిన వైద్యుడు మన తెలుగువాడు కావడం గర్వించదగిన విషయం.

మాటలు నేర్వడానికి, మాటలు రావటానికి ప్రధానమైనది 'వినికిడి శక్తి'. చిన్నతనంలోనే వినికిడి శక్తి లోపించటం మాటలు రాకపోవటానికి ప్రధాన కారణం అంటారు డా.రావు. ఈ లోపాన్ని సరిచేసే 'కాక్లియార్ ట్రాన్స్‌ప్లాంటేషన్' శస్త్ర చికిత్స చేసి వినికిడి శక్తి ప్రసాదించే నిపుణులలో డా.జి.వి.ఎస్.రావు ఒకరు.

'చెవి చాలా సున్నితమైన నిర్మాణాలతో కూడుకుని వుండడంతో చికిత్సా పద్ధతి కూడా సురక్షితంగా సున్నితంగా జరగాలి' అని చెప్పే డా.రావు మైక్రోసర్జరీతో వేలాది మందికి సునాయాసంగా శస్త్రచికిత్స చేసి శ్రవణేంద్రియ శక్తిని ప్రసాదించి అనేకమంది చేత ప్రశంసలు, గౌరవాలను సొంతం చేసుకున్నారు.

ఎంబిబిఎస్, ఆ తర్వాత ఎంఎస్‌ను గుంటూరు మెడికల్ కాలేజీలో పూర్తిచేసిన డా.జి.వి.ఎస్.రావు ఇప్పటి దాకా దాదాపు **30** వేల శస్త్రచికిత్సలను చేసారు. వాటిలో **10** వేల వరకూ మైక్రో ఇయర్ సర్జరీలున్నాయి. నేపాల్, పాకిస్తాన్, చైనా, సింగపూర్ లాంటి విదేశాల్లో సైతం సర్జరీలు నిర్వహించిన డా.రావు- ఇయర్ సర్జరీ, ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీలలో **50** మంది డాక్టర్లకు తర్ఫీదునిచ్చారు కూడా.

గత కొంత కాలంగా ఆంధ్రభూమి వీక్లీలో కాలమ్ నిర్వహిస్తున్న డా.జి.వి.ఎస్.రావుకి ఈ సందర్భంగా అభినందనలు.

---

మీ ప్రేమను అంగీకరించే పరిస్థితుల్లో నేను లేను. ప్రేమను సఫలం చేసుకునే పరిస్థితుల్లో కూడా మీరు లేరు. ఎందుకంటే తల్లిదండ్రుల మీద ఆధారపడిన విద్యార్థి దశలో మీరున్నారు. విద్యార్థి దశలోనే నా వాళ్లను పోషించుకోవాల్సిన బాధ్యతల్లో నేను ఉన్నాను. వాళ్లు నీ సొంత తల్లీ, నీ రక్తం పంచుకు పుట్టిన నీ తమ్ముడూ చెల్లీ కాదుగా, వారి గురించి నీకెందుకు ఆలోచన అని మీరు అనొచ్చు. కానీ ఈ లోకంలో మా నాన్న నాకంటూ మిగిల్చిపోయిన బంధం వాళ్లే. వాళ్లంతా నాకు లేకుంటే నేను ఈ ప్రపంచంలో ఒంటరినే. కాబట్టి నా వాళ్ల గురించి నేను ఇలా ఆలోచిస్తున్నప్పుడు, మీరు కూడా మీ తల్లిదండ్రుల గురించి, మీ గురించి, మీ చదువు భవిష్యత్తుల గురించి ఆలోచించండి. కాబట్టి ఇక ఈ విషయం ఇంతటితో వదిలేయండి. నన్ను మరచిపోండి. సమస్యలలో ఉన్నవారి పట్ల అవసరం లేని జాలిని ప్రదర్శించి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకండి. వీలయితే వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపండి. వస్తాను" అంటూ అక్కడి నుండి వడివడిగా అడుగులు వేస్తూ వెళ్లిపోయింది స్వాతి.

ఏమాత్రం ఊహించని సంఘటనకి షాక్ తిన్నట్లుగా అయిపోయి ఆమె వెళుతున్న వైపే శిలలా చూస్తుండిపోయాడు విశాల్.

○○○

కాలగర్భంలో నాలుగేళ్లు గిర్రున తిరిగాయి.

విశాల్ ఎం.బి.ఎ. కంప్లీట్ చేసి ఓ కంపెనీలో జాయిన్ అయ్యాడు. మనిషి కాస్త లావయి, రంగుతేలి ఇంకా అందంగా, హుందాగా తయారయ్యాడు.

స్వాతి కూడా బాధ్యతలు తెచ్చిన అనుభవంతో, వయసు కన్నా ఎక్కువగా పరిణతి చెందింది. తన తండ్రి ఉద్యోగం రావడంతో ఆమె ఇక నేను తిరిగి చూసుకోలేదు. ఉదయం నుండి సాయంకాలం దాకా ఉద్యోగం చేసేది. సాయంకాలం సంగీత పాఠాలు నేర్పేది. వచ్చిన ఆదాయాన్ని జాగ్రత్తగా ఇంటికి పొదుపుగా ఖర్చు చేస్తూ, మిగతా డబ్బు బాంక్‌లో తన పిన్ని పేర దాచేది. అంతేకాకుండా ఆదివారాలు, సెలవు దినాలలో చీరలకి పెయింటింగ్స్, ఎంబ్రాయిడరీలు వేసేది. స్వాతి శ్రమను చూసి ఆమె పినతల్లి మనసు కూడా పూర్తిగా మారిపోయింది. స్వాతికి చేదోడు వాదోడుగా ఉంటూ ఆమెను ఆప్యాయంగా చూసుకోసాగింది. తన పిన్నిలో వచ్చిన మార్పుకి స్వాతి చాలా సంతోషించింది. అంతే కాదు తనకు వచ్చిన కుట్లు, అల్లికలు, పెయింటింగ్స్, ఎంబ్రాయిడరీ వర్క్‌ని తన పిన్నికి కూడా నేర్పింది.

○○○

"ఇప్పుడు చెప్పు, నాతో పెళ్లికి నీవు సిద్ధమేనా?" అడిగాడు విశాల్ గుడిలో స్వాతి ఎదురుగా కూర్చుని. ఆ మాటకి అందంగా సిగ్గుపడింది స్వాతి.

"అబ్బో ఇంత సిగ్గు పడే అమ్మాయేనా, ఆనాడు నన్ను నిలబెట్టి అన్నేసి మాటలన్నది" తమాషాగా అన్నాడు విశాల్.

ఆ మాటతో స్వాతి మొహంలో రంగులు మారాయి.

"క్షమించండి. ఆ రోజు నేనున్న పరిస్థితి అలాంటిది. ఎప్పుడయినా ఒకరి అహంకారం , అధికారం, జాలి కింద మన ఆత్మాభిమానం నలిగిపోకూడదనే నేను కోరుకునేది. మిమ్మల్ని బాధిస్తే క్షమించండి."

"నో...నో... అలాంటిదేమీ లేదు. ఆ రోజు తర్వాత పెళ్లంటూ చేసుకుంటే నిన్నే చేసుకోవాలని గట్టిగా నిర్ణయించుకున్నాను. ఇప్పటికయినా నా ప్రేమ నిజమని నమ్ముతావా?"

"నమ్ముతాను" నవ్వుతూ చెప్పింది స్వాతి.

"అయితే... నాతో...పెళ్లికి..."

"సిద్ధమే" అంది. కానీ అంతలోనే "కాని నాదొక షరతు" అంది.

"ఏమిటది?"

"నేను పెళ్లి అయ్యాక కూడా ఉద్యోగం చేస్తాను. నావారికి ముందు ముందు ఏ సమస్య వచ్చినా వారిని ఆదుకునే ఆర్థిక స్వేచ్ఛ నాకుండాలి" చెప్పింది స్వాతి.

విశాల్ ఆమె వ్యక్తిత్వానికి ముగ్ధుడయ్యాడు. "ఈ నీ వ్యక్తిత్వమే స్వాతీ ఇన్నాళ్లయినా నిన్ను మరచిపోలేకుండా చేసింది. నీ ప్రపోజల్ నాకిష్టమే" అన్నాడు విశాల్.

స్వాతి ఆనందంగా నవ్వింది.

○

